

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

బుధవారం,27 ఆగస్టు 2025

8 పేజీలు


## 2027 నాటికి కేంద్రం సహకారంతో

# పోలవరం పూర్తి

- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్
- కాంగ్రెస్ దేశంలో వైషమ్యాలు పెంచే ప్రయత్నం చేస్తుంది
- గత ప్రభుత్వం పండగలపై టాక్సులు పెట్టి ఆంక్షలు విధించింది
- ఉచిత కరెంటుతో పండుగలకు సహకరిస్తున్న కూటమి ప్రభుత్వం
- ఏడాది కాలంలో ఏపీకి 10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి






**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** పోలవరం ప్రాజెక్టును 2027డిసెంబర్‌నాటికి కేంద్ర ప్రభుత్వ సహకారంతో కూటమి ప్రభుత్వం పూర్తిచేసేలా అన్ని చర్యలు చేపట్టినట్లు దీనికి కేంద్రం సహకారం పూర్తిగా ఉన్నట్లు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ తెలిపారు. కాకినాడ జిల్లాలో ఆయన సుడిగాలి పర్యటన మంగళవారం నిర్వహించారు. చాయ్‌పేచర్చ,మల్లాడిసత్యలింగ నాయకర్‌కుఘన నివాళులు, టూ టౌన్ సెంటర్ నుంచి నాయకులు కార్యకర్తలతో శోభాయాత్ర ర్యాలీగా నిర్వహించారు. అనంతరం సూర్య కళామందిరంలో భారతీయ జనతా పార్టీ విస్తృత సమావేశాన్ని కోలాహలంగా నిర్వహించారు. అనంతరం మీడియాతో రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ మాట్లాడుతూ 19వ జిల్లా యాత్రగా కాకినాడలో పర్యటించినట్లు పేర్కొన్నారు. కేంద్రం సహకారంతో రాష్ట్రప్రభుత్వం రాష్ట్రంఅభివృద్ధికిలో పరుగులు పెడుతుందని అన్నారు. ఈ ప్రభుత్వం వినాయక చవితి పండుగలకు నిర్వహించే పందిళ్లకు ఉచితకరెంటునిబంధనలు రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,

- తరువాయి 2లో..

## రేషన్ సరుకుల పంపిణీలో

# అక్రమాలకు చెక్



- స్మార్ట్ గవర్నమెంట్..స్మార్ట్ ఆలోచన
- 13వ డివిజన్‌లో స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** రేషన్ సరుకుల పంపిణీలో అక్రమాలకు చెక్‌పెడుతూ రేషన్ వ్యవస్థను ప్రక్షాళన చేసేలా లబ్ధిదారులకు స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ చేయడం మంచి ఆలోచన అని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే నగరంలో మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక 13వ డివిజన్ అంబేద్కర్‌నగర్‌లోని రేషన్ షాపు సమీపంలోని వద్ద లబ్ధిదారులకు ఆ స్మార్ట్ రైస్ కార్డులను ఇంటింటికీ వెళ్లి అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇది తమ కూటమి ప్రభుత్వానికి వచ్చిన స్మార్ట్ ఆలోచన అని అన్నారు. గతంలో మాదిరిగా పెద్ద పుస్తకాల వలే కాకుండా ఏటిఎం, ఆధార్ కార్డుల తరహాలో రాజముద్రతో పాటు లబ్ధిదారు చిత్రం ఉండే విధంగా స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతోందన్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఈ స్మార్ట్ రైస్ కార్డులను రూపొందించడం జరిగిందన్నారు.సదరు కార్డుపై ముద్రించిన క్యూఆర్ కోడ్ను స్కాన్ చేస్తే కుటుంబ సభ్యుల

- తరువాయి 2లో..

# వైయస్ జగన్‌ను కలిసిన ముద్రగడ



**కిర్లంపూడి,మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లిలో ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు కలిశారు. తన తండ్రి ముద్రగడ పద్మనాభం ఆరోగ్యం కోసం వైయస్ జగన్ ఎప్పటికప్పుడు తెలుసుకుని మా కుటుంబం పట్ల శ్రద్ధ తీసుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. వైయస్ జగన్మోహన్ రెడ్డిగారు తన తండ్రి ఆరోగ్యం ఎలా ఉందని తన తండ్రి ముద్రగడ పద్మనాభం ఆరోగ్యం మెరుగుపడేలా శ్రద్ధ తీసుకోవాలని గిరిబాబుకు సూచించారు.ముద్రగడ పద్మనాభం సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజాక్షేత్రంలోకి వచ్చిపార్టీకి సేవలు అందించాలన్నారు. నియోజకవర్గంలో పార్టీని గ్రామాల్లో బలోపేతం చేసే విధంగా కష్టపడి పనిచేసే పార్టీని బలపరచాలని గిరిబాబుకు తెలిపారు.

# కాకినాడలో ఆయుర్వేద కళాశాల

## ఏర్పాటుకు చర్యలు

- రూ.16.40 కోట్లతో కేంద్రానికి ప్రతిపాదనలు - ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ వెల్లడి

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** జిల్లా కేంద్రం కాకినాడలో ఆయుర్వేద కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ వెల్లడించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కాకినాడలో మహిళా పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో నిర్మించిన 50 పడకల ఆయుష్ ఆసుపత్రికి కొనసాగింపుగా ఆయుర్వేద కళాశాల నిర్మాణానికిచర్యలు తీసుకోవాలని కోరుతూ గత ఏడాది నవంబర్‌లో కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి ప్రతాప్‌రావు జాదవ్‌కు లేఖ రాయగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు పంపిస్తే 'నేషనల్ ఆయుష్ మిషన్' పథకం కింద నిధులు మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. దీనిపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్‌ను వ్యక్తిగతంగా కలిసి కాకినాడలో ఆయుర్వేద కళాశాల నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేయగా సానుకూలంగా స్పందించి ఇటీవల కేంద్రానికి రూ.16.40 కోట్ల అంచనా

- తరువాయి 2లో..



ఆయుర్వేద కళాశాల నిర్మాణం కోసం మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను కలిసిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ (ఫైల్ ఫోటో)

# ఈ నెల 31న రామచంద్రపురంలో ఉద్యోగ మేళా

## నిరుద్యోగులకు సువర్ణ అవకాశం : మంత్రి సుభాష్

**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో వారం వారం నిర్వహించే జాబ్ మేళాలో భాగంగా ఈ నెల 31న ఉదయం 10 గంటలకు రామచంద్రపురంలోని ఉపాధి భవన్‌లో జాబ్ మేళా జరుగుతుందని మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ జాబ్ మేళాలో మదర్ సొన్, ముతూట్ ఫైనాన్స్, గూగుల్ పే కంపెనీలు హాజరుకానున్నారు. మదర్ సొన్ కంపెనీ లో 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, బి.టెక్, డిప్లొమా, ఐటీఐ చదివిన19నుండి 25 సంవత్సరాలు లోపు పురుష అభ్యర్థులు,19నుండి 32 సంవత్సరాలు లోపు స్త్రీ అభ్యర్థులు చెన్నైలో అసెంబ్లీ ఆపరేటర్ రూ.17,000లు నుండి రూ.18,000లు జీతముతో పని చేయుటకు; ముతూట్ ఫింకార్ప్ కంపెనీలో ఏదైనా డిగ్రీ చదివిన20నుండి 27 సంవత్సరాలలోపు



పురుష అభ్యర్థులకు కోనసీమ, కాకినాడ జిల్లాలో బ్రాంచ్ ఎగ్జిక్యూటివ్ ట్రైనీగా మొదటి ఆరు నెలలు రూ.10వేలు నుండి రూ.14వేలు, తరువాత రూ.18,000-20,000లజీతముతో పని చేయుటకు; గూగుల్ పేలో 18నుండి 40

- తరువాయి 2లో..

# భారీ గణనాధుని విగ్రహ ప్రతిష్ట



జగ్గంపేట, మేజర్ న్యూస్ : కాత్రావులపల్లి గ్రామంలో ఎన్ఆర్ఐ కల్లేపల్లి రాజేష్ ఆర్థిక సహాయంతో భారీ గణనాధుని విగ్రహ ప్రతిష్ట జరిగింది. తాను పుట్టిన గ్రామానికి ఎంతో కొంత సేవ చేయాలనే ఉద్దేశంతో కల్లేపల్లి రాజేష్ అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కరోనా సమయములో రోగులకు ఆక్సిజన్ కొలత ఉండడంతో ఆక్సిజన్ సిలిండర్లను అందజేశారు. చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గ్రామానికి ఎన్నో సేవ కార్యక్రమాలు చేశారు. గ్రామానికి మంచినీటి కొరత ఉందని తెలుసుకుని 18 లక్షల రూపాయలతో జీఎల్ ఆర్ బోర్ వేయించి కాత్రావులపల్లి గ్రామానికి దాహార్తిని తీర్చారు. సంవత్సరానికి ఒకసారి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి యువతను ఉత్తేజ పరుస్తున్నారు. జగ్గంపేట టౌన్‌కు ,పోలీస్ స్టేషన్‌కు సీసీ కెమెరాలు అందజేశారు. పోలీసు లకు యూనిఫాం ను అందజేశారు. గత మూడు సంవత్సరాల నుండి కాత్రావులపల్లి గ్రామంలో గణపతి నవరాత్రులను ఎంతో వైభవం గా నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం 28 అడుగుల భారీ గణనాధుని మహారాష్ట్ర నుండి తీసుకువచ్చి కాత్రావులపల్లిలో ప్రతిష్టించినారు. ప్రతిష్టా కార్యక్రమంలో గ్రామములో ముఖ్య అతిథులుగా కాకినాడ డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి, జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మల రామస్వామి మాట్లాడుతూ కల్లేపల్లి రాజేష్ తనకు జన్మనిచ్చిన గ్రామానికి ఎంతో కొంత సేవ చేయాలని ఉద్దేశంతో ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ కల్లేపల్లి రాజేష్ చేసిన సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కల్లేపల్లి రాజేష్ అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీవారి హుండీ ఆదాయం రూ.8,88,000లు

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం ఐ.పోలవరంలో తిరుమల తిరుపతి దేవస్థానముకు చెందిన హుండీలు ఆదాయం రూ.8,88,000లు వచ్చినట్టు ఆలయ అధికారులు ప్రకటించారు. గోవిందగిరి శ్రీ వేంకటేశ్వర దివ్య క్షేత్రంలో (పరకామణి సేవ) హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. టి.టి.డి ఉన్నతాధికారి జిమేధార్ చిన్న వేంకటేశులు పర్యవేక్షణలో ఆలయ అధికారులు నారాయణరాజు, రూపుసాయి ఆధ్వర్యంలో సిబ్బంది, శ్రీవారి సేవకులు హుండీలు లెక్కించారు. గత 11 నెలల్లో వచ్చిన హుండీ ఆదాయం రూ.8,88,000లు వచ్చిందని ఆలయ అధికారులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గోవిందగిరి శ్రీవారి సేవా బృందం కో-ఆర్డినేటర్ నల్లమిల్లి వేంకటరామారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 31న రామచంద్రపురంలో ఉద్యోగ మేళా

మొదటిపేజి తరువాయి

సంవత్సరముల లోపు డిగ్రీతో పాటు రెండుసంవత్సరాల సంబంధిత అనుభవం కలిగిన పురుష అభ్యర్థులకు ఈస్ట్, వెస్ట్, కాకినాడ, ఏలూరు, కోనసీమ, వైజాగ్ జిల్లాలో రూ.35,000 జీతముతో టీం లీడర్‌గా, 18 నుండి 40 సంవత్సరములలోపు 10వ తరగతి,ఆపై చదివిన పురుష అభ్యర్థులకు ఆంధ్రప్రదేశ్ మొత్తం పని చేసే విధముగా వీక్లీ పేమెంట్స్ విధానంలో ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా పని చేయుటకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని, రామచంద్రపురం కేవీఆర్ హాస్పిటల్ వెనుక గల ఉపాధి భవన్‌నందు ఈ ఇంటర్వ్యూలు నిర్వహించబడునని, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్, ఉపాధి ప్రాజెక్ట్ డైరెక్టర్ రాంకుమార్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. మరిన్ని వివరాలు కోసం 95154 81671 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

# ముందస్తు గణపతి ఉత్సవాలు

**- చదువుతోపాటు సంస్కారం నేర్పించాల్సిన బాధ్యత అందరిది**

**- విద్యార్థుల్లో భక్తిభావం పెంపొందేలా చర్యలు**

**- వినాయక చవితిపై అవగాహన**

**- శ్రీ ఆదిత్య స్కూల్ డైరెక్టర్ వెంకట్, ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి**

**ఎటపాక, మేజర్ న్యూస్ :** పాఠశాల స్థాయిలో విద్యార్థుల్లో భక్తి భావం పెంపొందేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు శ్రీ ఆదిత్య స్కూల్ డైరెక్టర్ వెంకట్,ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం తోటపల్లి శ్రీ ఆదిత్య స్కూల్ ఆవరణంలో మంగళవారం ముందస్తు వినాయక చవితి వేడుకలు సందడిగా జరిగాయి. ఇందులో భాగంగా విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణతో పాఠశాలకు హాజరయ్యారు. నందిగామ, గన్నవరం, తోటపల్లి, సీతాపురం, మురుమూరు, కాపుగోంపల్లి, నెల్లిపాక, చోడవరం, రాయనపేట గ్రామాల నుంచి విద్యార్థులు మట్టితో చేసిన చిన్న చిన్న గణపతి విగ్రహాలను తీసుకొచ్చారు. పాఠశాలలోని ఒక తరగతి గదిలో అన్ని విగ్రహాలను పెట్టి పూజలు చేశారు. ఈ సందర్భంగా వెంకట్, రాజ్యలక్ష్మి మాట్లాడుతూ పాఠశాలలో అన్నీ పండుగలు నిర్వహిస్తూ విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు. భావితరాలు బావుండాలంటే పిల్లలకు క్రమశిక్షణ నేర్పించాలన్నారు. విద్యార్థులకు




భక్తిభావం అలవాటు చేయాలని తద్వారా దురలవాట్లకు దూరం అవుతారన్నారు. చదువుతో పాటు సంస్కారం నేర్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో సత్యమల్లికా, నాగజ్యోతి, ఖాసీం, శ్రీను, అప్పాజీ, ప్రసన్న, జ్యోత్స్న, సంధ్య, నమ్రత, వరలక్ష్మి, నాగేంద్రమ్మ, రమాదేవి, ఇమాన్సి, దివ్య, వెంకటలక్ష్మి, శివదేవి, శివాని, వాసవి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## 2027 నాటికి కేంద్రం సహకారంతో పోలవరం పూర్తి

మొదటిపేజి తరువాయి

ఐటీ మంత్రి లోకేష్‌లను అభినందించారు. గత ప్రభుత్వం పండగలపై టాక్సులు పెట్టి పోలీసులతో ఆంక్షలు విధించి హిందువులపై పెత్తనం చెలాయించిందన్నారు. కాంగ్రెస్ దేశంలో వైశాల్యాలుపెంచే ప్రయత్నంచేస్తుందని తీవ్రంగా విమర్శించారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తో అభివృద్ధి సాధ్యమవుతుందని, గత ఏడాది కాలంలో ఏపీకి 10 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ వివరించారు. రాబోయే దుర్గా నవరాత్రులకు కూడా ఉచిత విద్యుత్ ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ప్రధానమంత్రి మోడీ కాకినాడ జిల్లా అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారన్నారు. అభివృద్ధికి వివిధ శాఖల ద్వారా పెద్దఎత్తుననిధులు సమకూరుస్తున్నా రన్నారు. కోతకు గురవుతున్న ఉప్పాడ సముద్ర తీరంలో జియో టాగ్‌లైన్ నిర్మాణానికి కృషి జరుగుతోందని, మడ అడవులు అభివృద్ధికి చర్యలు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కేంద్రం ద్వారా అనేక పరిశ్రమలు రాష్ట్రానికి రాబోతున్నాయన్నారు. ఏడాదిన్నర కూటమి ప్రభుత్వ కాలంలో పది లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. కాకినాడ జిల్లా బిజెపి కమిటీ సమైక్యంగా అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు.మోడీ మూడవ సారి అధికారంలోకి వచ్చాక సోలార్ కరెంటు ఉత్పత్తిపై చర్యలు చేపట్టారన్నారు. కూటమి ప్రభుత్వం సూర్య గృహ్హా పేరుతో కేంద్ర పథకాలను అమలు చేస్తోందన్నారు. ఇండియా కూటమి రోజుకో అబద్ధం ప్రచారం చేస్తోందని విమర్శించారు. కూటమి పాలన బాగుందన్నారు. కూటమి భాగస్వాములతో కలిసి ముందుకు వెడతామన్నారు. కాకినాడ స్మార్ట్ నిధులు దుర్వినియోగం అయ్యాయని అన్నారు. కాకినాడ నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు ఏర్పాటు, విద్యుత్ తీగలు లేని నగరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం కోటిపల్లి రైల్వే లైన్‌కు తన వాటా నిధులు ఇవ్వని కారణంగా పనులు ఆలస్యం అయ్యాయని, త్వరలోనే నిర్మాణ పనులు పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న యెనిమిరెడ్డి మాలకొండయ్య, జిల్లాలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేషన్ సరుకుల పంపిణీలో అక్రమాలకు చెక్

మొదటిపేజి తరువాయి

వివరాలు, ఈకేవైసీ స్థితి, రేషన్ సరుకుల వివరాలు, కేటాయించిన పరిమాణం, రేషన్ పొందిన స్థితి, డిపో వివరాలు తెలుస్తాయన్నారు. అంతే కాకుండా రాష్ట్రంలో ఎక్కడి వారైనా... ఎక్కడి నుంచ్కెనా రేషన్ తీసుకునే సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం నగరంలో వేలాది మంది దరఖాస్తు చేసుకున్నారని అవన్నీ కూడా ప్రాసెస్ చేయడం జరిగిందన్నారు. అర్హులందరికీ కార్డులు ఇవ్వడం జరుగుతోందన్నారు. అయితే గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఒక్క కొత్త రేషన్ కార్డు ఇచ్చిన దాఖలాలు లేవని మండిపడ్డారు. వైకాపా జారీ చేసిన రేషన్ కార్డుల్లో వారు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, ప్రస్తుత కడప ఎమ్మెల్యే జగన్ ఫొటోలు ముద్రించారని గుర్తు చేశారు. అయితే కూటమి ప్రభుత్వం అటువంటి తప్పులు చేయకుండా కేవలం రాజముద్ర, మరియు లబ్ధిదారుల ఫొటోలను మాత్రమే ముద్రించిందని అన్నారు. కాగా నగరంలో ఉన్న 83,547 కార్డులకు గాను 82,322 స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. మిగిలినవి అందుబాటులో లేకపోవడం, వేరే ప్రాంతాలకు వెళ్లడం జరిగిందన్నారు. 13వ డివిజన్ ఇన్‌ఛార్జ్ కప్పల వెలుగు కుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కడలి రామకృష్ణ, మరుకుర్తి రవి యాదవ్, బొర్రా చిన్ని, నగరబోయిన రామకృష్ణ, చెల్లుబోయిన సూర్యనారాయణమూర్తి, వై దేవీప్రసాద్, కరగాని వేణు, రాయి అప్పన్నబాబు, ఈతలపాటి రవి, మల్లెల శ్రీనివాస్, మళ్ల వెంకటరాజు, సలాది ఆనంద్, మామిడి శ్రీను, బర్ల గిరిజ, కానేటి ప్రభుదాసు, కానేటి కృపామణి, చిన్ని, అధిక సంఖ్యలో మహిళలు, రేషన్ డీలర్లు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడలో ఆయుర్వేద కళాశాల ఏర్పాటుకు చర్యలు

మొదటిపేజి తరువాయి

వ్యయంతో కళాశాల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. త్వరలో కేంద్రమంత్రి ప్రతాప్‌రావు జాదవ్ ను వ్యక్తిగతంగా కలిసి నిధులు మంజూరుకు తన వంతు కృషి చేస్తానని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. త్వరితగతిన స్పందించి కేంద్రానికి ప్రతిపాదనలు పంపిన మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మాకిరెడ్డి గణేష్‌బాబు



**– వెలమలకు అసెంబ్లీ స్థానం కేటాయించాలని వినతి**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్‌ను 93 బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు మాకిరెడ్డి భాస్కర్ గణేష్ బాబు మరియు వెలమ సంఘం నాయకులు మంగళవారం సూర్యకళామందిరంలో మర్యాదపూర్వకంగా కలసి సాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బిసిలకు పార్టీలో గుర్తింపు వచ్చేవిధంగా పదవులను కేటాయించాలని కోరారు. కాకినాడజిల్లా7 నియోజకవర్గాలలో తుని నియోజకవర్గంలో 60వేలకుపైగా ఓట్లు ఉన్నవెలమలకు ప్రాధాన్యత ఇచ్చి వచ్చే ఎన్నికలలో అసెంబ్లీ స్థానం కేటాయించాలని మరియు పిఠాపురం నియోజకవర్గం సంబంధించి కూడా పద్మశాలి దేవాంగ కులస్తులు అత్యధిక శాతం ఉన్నారని, వారికి కూడా మీ పార్టీ తరఫున పిఠాపురం నియోజవర్గానికి కూడా సముచిత స్థానం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా 93 బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు మాకిరెడ్డి భాస్కర్ గణేష్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో బిసిలకు పార్టీలో గుర్తింపు వచ్చేవిధంగా పదవులను కేటాయించాలని కోరారు. పార్టీ తరుపున రాష్ట్రంలో 55 శాతం కంటే ఎక్కువ వున్న బీసీలకు దమాషా పద్ధతిలో సీట్లు కేటాయించాలన్నారు. కాకినాడ జిల్లాలో బీసీలు అత్యధికంగా ఉన్నప్పటికీ ప్రధాన పార్టీలు కాపులకు ఎక్కువ సీట్లు కేటాయిస్తున్నారని, తమరు మీ పార్టీలోనైనా బీసీలకు పెద్దపీట వేస్తారని ఆశిస్తున్నామన్నారు. ఈవిషయాన్ని అన్ని ప్రధాన పార్టీలు తెలుగుదేశం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీల దృష్టికి తీసుకువెళ్ళడం జరిగిందన్నారు. జనసేన పార్టీ అయితే కాకినాడ జిల్లాను మొత్తం కాపుల జిల్లాగా మార్చేస్తున్నారన్నారు.

కనుక మీ జాతీయ పార్టీ అధినాయకుల దృష్టికి తీసుకువెళ్ళి మా కాకినాడ జిల్లాకు సంబంధించిన విషయం తెలియపరిచి మా బీసీలకు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు. కాకినాడ జిల్లాలో కాపులు, ఎస్సీలు తరువాత మూడవ స్థానంలో జనాభా ప్రాతిపదికన కొప్పుల వెలమలు, వెలమ దొరలు, ఆది వెలమలు, పోలినాఇ వెలమలు వున్నారన్నారు. కాకినాడ జిల్లాలోకూటమిప్రభుత్వంలోతుని నియోజక వర్గాల్లో 60 వేల ఓట్లు ఉన్న నియోజకవర్గం కావున వెలమలకు (కొప్పుల వెలమ) సీటు ఇప్పించాలని 93 బీసీ కులాల ఐక్యవేదిక తరుపున కోరుతున్నామన్నారు. ఇప్పటివరకూ కాకినాడ జిల్లాలోని అగ్నికుల క్షత్రియులకు, యాదవులకు, శెట్టిబలిజలకు అసెంబ్లీ స్థానాలు కేటాయిం చడం జరిగిందని,అందుకే కొప్పులవెలమలకు పిఠాపురం నియోజక వర్గంలో దేవాంగ పద్మశాలి కులస్తులకు కూడా అవకాశం కల్పించాలని విన్నవించుకు ంటున్నామన్నారు.

ఈమేరకు వినతి పత్రాన్ని భారతీయ జనతా పార్టీ ఆంధ్రరాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్‌కు అందజేశారు.

## ధరిత్రి రక్షిత సమితి చేస్తున్న కృషి అభినందనీయం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణకు జల కాలుష్య నివారణకు ధరిత్రి రక్షిత సమితి చేస్తున్న కృషి అబినందనీయం అని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా పేర్కొన్నారు. కాకినాడ భానుగుడి సెంటర్లో ధరిత్రి రక్షిత సమితి ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ధరిత్రి రక్షిత సమితి ప్రెసిడెంట్ సిమకుర్తి సురేఖ అధ్యక్షత వహించగా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా ముఖ్యఅతిథిగా పాల్గొని మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్య క్రమాన్ని ప్రారంచించారు. కాకినాడ పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చి మట్టి గణపతి విగ్రహాలను తీసుకువెళ్ళారు. ఈసందర్భంగా జె.సి. రాహుల్ మీనా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మట్టి గణపతి విగ్రహాలను పూజించాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ కొమిరిశెట్టి నరసింగరావు, ట్రెజరర్ సిమకుర్తి మురళీకృష్ణ, సభ్యులు కృష్ణకుమార్, మణికంఠ, డా.అలపాటి శ్రీనివాస్, డా. నాగేంద్రకుమార్, మృత్యుంజయ రావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా బాలమందిర్‌లో మదర్ థెరీసా 115వ జయంతి వేడుకలు



**కొత్తపేట,మేజర్‌న్యూస్:** డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం కొత్తపేట విద్యా బాల మందిర్ హైస్కూలులో మదర్ థెరీసా 115వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి కరస్పాం డెంట్ రామోజు అనురాధ పూలమాలలు వేసి నివాళులర్పించారు. పంచాయతీలో గల మదర్ థెరీసా విగ్రహానికి పంచాయతీ సర్పంచ్ బూసి జయలక్ష్మి భాస్కరరావు,ఉపసర్పంచ్ విళ్ళ మారుతి ప్రసాద్ మదర్ థెరీసా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ మానవతా సేవకు ప్రతీకగా నిలిచిన నిరుపేదల సేవకు తన జీవితాన్ని అంకితం చేసి మాధవసేవ మాధవసేవ అని భావించి ఎంతోమంది జీవితాల్లో ఆశాకిరణంగా నిలిచింది అన్నారు. తదుపరి మా పాఠశాల తొమ్మిదవ పదవతరగతి విద్యార్థులచే ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న సుమారు అరవై మంది రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు పంచారు. ఈకార్యక్రమంలో ప్రదాన ఉపాధ్యా యులు నూకపేయి శివరత్నం, సుధాకర్, హుస్సేన్, ఆసుపత్రి హెడ్ నర్సు దేవి జనని, విద్యార్థులు పాల్గొన్నారు.

# నాటుసారాయి రహిత గ్రామంగా 'నేమం'



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా, ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్, కాకినాడ నార్త్ పరిధిలో కాకినాడ రూరల్ మండలం, నేమం గ్రామంలో మంగళవారం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె.రామ్మోహన్‌రావు ఆధ్వర్యంలో సబ్ ఇన్స్పెక్టర్ బి.ఎన్.ఎస్.వరహాలు, హెడ్ కానిస్టేబుల్ కె.కనకారావు, గ్రామ సర్పంచ్ రామదేవపు సూర్యప్రకాష్‌రావు ఆధ్వర్యంన, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎస్.వి.ఎల్.దేవి, విఆర్వో పి.సత్యనారాయణ మరియు కమిటీ సభ్యులు, మరియు గ్రామ ప్రజలతో కలిసి గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ సభలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన "నవోదయం 2.0" పథకంపై విస్తృతంగా ప్రచారం నిర్వహించి, ఆ గ్రామంలో ప్రజలు నాటుసారాయి జోలికి వెళ్లకుండా ఇతర జీవన ఉపాధి కలిపిస్తున్నాము అనియు అన్ని ప్రభుత్వ శాఖల సహకారంతో నాటు సారాయిని నిర్మూలించినామని, అందుచే నేమం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ది.26.08.2025వ తేదీన నేమం గ్రామాన్ని "సారా రహిత గ్రామంగా" ప్రకటిస్తున్నట్లు సిఐ కె.రామ్మోహన్‌రావు తెలియచేశారు.

## చంద్రబాబు 14 ఏళ్ల సీఎం హెూదాలో 13 డిఎస్సీలు నిర్వహణ

**– 1లక్షా 80వేల 208 పోస్టుల భర్తీతో చరిత్ర**
**– టీడీపీ కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల వెల్లడి**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** మెగా డీఎస్సీతో కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా నిలిచిందని టీడీపీ కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ యువతకు ఇచ్చిన హామీ ప్రకారం 16,347ఉపాధ్యాయ పోస్టులతో మెగా డిఎస్సీ నిర్వహించామన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న ప్రతిసారీ టీచర్ పోస్టుల భర్తీకి క్రమం తప్పకుండా డిఎస్సీ నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా గత పాలనలో చేపట్టిన నియామకాల గణాంకాలను వెల్లడించారు. డీఎస్సీ నిర్వహించకుండా వైసీపీ 24 కేసులు వేయించినా, వాటిని అధిగమించి నిర్వహించిన ఘనత మంత్రి లోకేష్‌కు దక్కుతుందన్నారు. చంద్రబాబు హయాంలో దాదాపు 1,80,208 టీచర్ పోస్టులను భర్తీ చేసామన్నారు. ప్రభుత్వం ఎల్లవేళలా నిరుద్యోగులకు అండగా ఉంటుందని నవీన్ మరోసారి చెప్పారు. డీఎస్సీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, దివ్యంగ అభ్యర్థులకు వయసు మినహాయింపు ఇచ్చి వారికి అండగా నిలబడ్డమే కాకుండా విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాలతో పాటు స్టూడెంట్ టీచర్ నిష్పత్తికి సరిపడా ఉపాధ్యాయులు ఉంటేనే విద్యారంగ ముఖచిత్రం మార్చగలిగేదని నమ్మిన మంత్రి లోకేష్ విద్యార్థుల కల నిజం చేశారన్నారు. చంద్రబాబు సీఎంగా ఉండి ఇప్పటివరకు 13 డిఎస్సీలు నిర్వహించి 1లక్షా 80 వేల 208 పోస్టులు భర్తీ చేసి చరిత్ర సృష్టించారన్నారు.

టీచర్లపై పని ఒత్తిడి తగ్గించేందుకు గత ప్రభుత్వంలో ఆరు రకాల బడుల విధానం ఉండగా కూటంమి ప్రభుత్వం వాటిని తొమ్మిది రకాల బడులుగా మార్చి సులభతరం చేసిందన్నారు. చంద్రబాబు మెగా డీఎస్సీ నిర్వహిస్తే సైకో జగన్ దగా డీఎస్సీ నిర్వహించారని నవీన్ విమర్శించారు. ఈ సమావేశములో తూము కుమార్, అనుకుల శ్రీకాంత్ పాల్గొన్నారు.




# 'ఇండస్ట్రీ 4.0 & 5.0 సాంకేతిక పరిజ్ఞానం' పై అవగాహన సదస్సు







**కాకినాడ, మేజర్ న్యూస్ :** జెఎన్‌టియుకె ప్రాంగణంలో మంగళవారం ఉదయం అలూమ్ని ఆడిటోరియంలో అటల్ ఇంక్యుబేషన్ సెంటర్ ఎలీప్ వీహబ్ (ఏఐసి ఎఎల్ఈఏపి డబ్ల్యూఈహెచ్‌యుబి), అటల్ ఇన్నోవేషన్ మిషన్ (ఏఐఎం), నీతి అయోగ్ మరియు మైటీ స్టార్టప్ హబ్ (మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ &ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ స్టార్టప్ హబ్) సహకారంతో 'ఇండస్ట్రీ 4.0&5.0 సాంకేతిక పరిజ్ఞానం, విద్యార్థులు మరియు అధ్యాపకులకు ఇంక్యుబేషన్, యాక్సలరేషన్ సహాయం' అనే అంశంపై అవగాహన సదస్సును నిర్వహించారు.

మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (మైటీ)టెక్నాలజీ ఇంక్యుబేషన్&డెవలప్‌మెంట్ ఎంట్రప్రెన్యూర్స్ (టైడ్ 2.0) పథకంలో ఈ సదస్సును నిర్వహించడం జరిగింది. సదస్సుకు డైరెక్టర్ ఆఫ్ ఇన్నోవేషన్స్ ప్రొఫెసర్ ఏ.గోపాలకృష్ణ అధ్యక్షత వహించగా ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్‌కె.ప్రసాద్,డైరెక్టర్ అకడమిక్స్ ప్రొఫెసర్ ఎంహెచ్ఎం.కృష్ణప్రసాద్ వేదికనలంకరించగా ముఖ్యఅతిథిగా ఏఐసి ఎఎల్ఈఏపి డబ్ల్యూఈహెచ్‌యుబి ఛీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ డాక్టర్ జహూరుల్లా ఎస్.ఎండి విచ్చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ జహూరుల్లా ఎస్.ఎండి తమ17సంవత్సరాల అనుభవాన్ని పంచుకుంటూ పరిశ్రమలు, పరిశోధన, విద్యా రంగాల్లో వచ్చిన అనుభవాలతో యువతకు మార్గదర్శనం చేశారు.ఇండస్ట్రీ 4.0&5.0యొక్క ప్రాముఖ్యత, స్టార్టప్‌లకు అందే సహకారం, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలను వివరించారు. అలాగే డీప్‌టెక్ స్టార్టప్‌లు, ఎంఎస్‌ఎంఈ ఆవిష్కరణ నమూనాలు, టైడ్ 2.0 ద్వారా వచ్చిన అవకాశాల యొక్క ప్రాముఖ్యతను విశదీకరించారు.ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్‌కె.ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న విద్యాసంస్థలు కేవలం బోధన, పరిశోధనా పరిమితులే కాకుండా ఆవిష్కరణ, వినూత్న ఆలోచనల ద్వారా విద్యార్థులు, అధ్యాపకులు ప్రామాణికతతో కూడిన పరిశోధనలకు ప్రోత్సాహం ఇవ్వాలన్నారు. ఈ విధమైన ఆవిష్కరణలకు, పరిశ్రమల మధ్య వారధిగా ఏఐసి ఎలీప్ వీహబ్ మరియు మైటీ స్టార్టప్ హబ్‌లు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఇది దేశం యొక్క స్వావలంబన మరియు ప్రపంచ పోటీతత్వ దృక్పథానికిదోహదపడేందుకు ఎంతగానో ఉపకరిస్తుందన్నారు .అనంతరం డాక్టర్ జహూరుల్లా ఎస్.ఎండి విద్యార్థులు మరియు అధ్యాపకులతో ప్రత్యక్షంగా మాట్లాడేందుకు గాను ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించగా వారు తమ ఆవిష్కరణల ప్రాజెక్ట్‌లకు మార్గనిర్దేశానికై పలు సూచనలు, సలహాలు కోరడం జరిగింది.

కాకినాడ నగరాన్ని ఆవిష్కరణ మరియు వ్యవస్థాపకతకు కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా, విద్యారంగం మరియు పరిశ్రమలమధ్య అంతరాన్ని తగ్గించేందుకు ఈసదస్సు ఒకమంచి వేదికగా నిలిచింది.ప్రొఫెసర్ ఏ.గోపాలకృష్ణ ఈ సదస్సును విజయవంతం చేసేందుకు ప్రతీ అంశాన్ని స్వయంగా పర్యవేక్షించారు. యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్.మోహన్‌రావు విద్యార్థులు ఇటువంటి సదస్సులలో ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆర్.శ్రీనివాసరావు సదస్సుకు అవసరమైన మార్గదర్శకాలను, సదస్సు విజయవంతానికి సహకారం అందించారు. రెక్టార్ ప్రొఫెసర్ వి.వి.సుబ్బారావు మద్దతుతో ఈ సదస్సు విజయవంతంగా నిర్వహించబడింది.

# ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన ఎస్సై రమేష్



**చింతూరు, మేజర్‌న్యూస్ :** దేశ, రాష్ట్రవ్యాప్తంగా ఎరువుల కృత్రిమ కొరత సృష్టించటం, ఎక్కువ రేట్లకు అమ్మటం, నిరోధక చర్యలలో భాగంగా చింతూరులో మంగళవారం ఎస్సై రమేష్, హార్టికల్చర్ ఆఫీసర్ ముత్తయ్య, ఎర్రం పేట లోని మన గ్రోమోర్ ఫెర్టిలైజర్, షాపును మరో ప్రైవేట్ షాప్‌ను తనిఖీ నిర్వహించారు.

ఆయా షాపుల్లో డిఎపి, యూరియా నిల్వలు లేవని నిర్ధారించారు. ఈ మేరకు ప్రభుత్వ ఉన్నతాధికారులకు నివేదిక పంపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

# పెన్షనర్ల బకాయులు వెంటనే చెల్లించాలి

**- యర్రమోతు ధర్మరాజు**

**ధవళేశ్వరం, మేజర్ న్యూస్ :** ధవళేశ్వరం పెన్షనర్స్ అసోసియేషన్ (ఏ పి ఎస్ జి ఆర్ ఈ ఏ రాష్ట్ర అనుబంధం) అధ్యక్షులు యర్రమోతు ధర్మరాజు అధ్యక్షతన పెన్షనర్స్ సంఘ భవనంలో జరిగింది. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన పిదప ప్రతీ నెలా మొదటి తేదీన పెన్షన్లు జమ చెస్తున్నందుకు దన్యవాదములు తెలిపారు. అలాగే రహదార్లు మరమ్మత్తులు, కొత్తవి నిర్మించడం, మహిళలకు స్త్రీశక్తి ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, ఏటా మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, పదోతరగతిలో అత్యదిక మార్కులు సాధించిన విద్యార్ధులకు నగదు పారితోషికం వంటి పలు సంక్షేమ పథకాలు అమలు చేయడం శుభ పరిణామం, అయితే గత ప్రభుత్వం వేతన సవరణ బకాయిలు, కరువు బత్యం కిస్తీలు చెల్లింకుండా పెన్షనర్లను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని అద్యక్షోపన్యాసంలో ఆవేదన వ్యక్తంచేశారు, ప్రధాన కార్యదర్శి దువ్వూరి కామేశ్వరశర్మ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉద్యోగులకు, విశ్రాంత ఉద్యోగులకు సుమారు ముప్పై వేల కోట్లు బకాయి పెట్టగా ఇటీవల రెండు దపాలుగా తొమ్మిది వేల ఐదువందల కోట్లు చెల్లించినా విశ్రాంత ఉద్యోగులకు ఎలాంటి ప్రయోజనం జరగలేదన్నారు, కోశాదికారి ఉర్రింకల సత్యనారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం చెల్లించ వలసిన బకాయిలతో పాటు పన్నెండో వేతన సవరణ కమిటీ వేయాలని కోరారు, అసోసియేట్ ప్రెసిడెంట్ తోరం కేశవరావు మాట్లాడుతూ వేతన సవరణ కమిటీ వేసే వరకు తాత్కాలిక బృతి ప్రకటించాలని కోరారు, ఇటీవల



రాష్ట్ర జె ఏ సీ ఆద్వర్యంలో జరిగిన సమావేశంలో మూడు నెలల్లో ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని లేని ఎడల ఆందోళనలకు కార్యాచరణ రూపొందిస్తామన్న ప్రతిపాదనకు ధవళేశ్వరం యూనిట్ మద్దతు తెలుపు తున్నామని తెలియజేశారు, ఈ సమావేశంలో ప్రసాద్, అరవ సత్యనారాయణ మూర్తి, కొండా సూర్యనారాయణ, సామర్తకుర్తి సుబ్బారావు, దానియెలు, ఆంజూరి సూర్యారావు, శ్రీరంగం వెంకటేశ్వరరావు, కొంజర్ల వెంకటరత్నం, అప్పారావు,కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శరవణ ఆధ్వర్యంలో పర్యావరణ హిత మట్టి వినాయక విగ్రహాల ఉచిత పంపిణీ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శరవణ ఆధ్వర్యంలో సర్పవరం జంక్షన్, ఎంఆర్ఓ ఆఫీస్ సమీపంలో పర్యావరణ హిత మట్టి వినాయక విగ్రహాల ఉచిత పంపిణీ జరిగింది. క్లబ్ అధ్యక్షుడు అలై. యాళ్ళ రత్నరావు నేతృత్వం వహించి, పర్యావరణ పరిరక్షణలో మట్టి విగ్రహాల ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్య అతిథి ఎస్.ఎల్.ఎన్. కుమారి, తహసీల్దార్ & మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్, కార్యక్రమాన్ని ప్రారంభించి, పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఉచిత మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసినందుకు క్లబ్ సభ్యులను అభినందించారు. పి.డి.జి. అలై. కొవ్వూరి మునిరెడ్డి మాట్లాతు, సభ్యుల సేవాభావాన్ని ప్రశంసించారు. ప్రోగ్రామ్ ఛైర్మన్ అలై. కుదిపూడి వెంకటేశ్వరరావు మరియు అలై. యడవిల్లి మురళీధర్ తెలిపారు దాదాపు 1000 మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేయబడ్డాయి. వీటిని అలై. బండారు భాస్కరరావు మరియు అలై. డి.ఎల్. శాస్త్రి స్పాన్సర్ చేశారు. క్లబ్ సభ్యులు అలై. ఆర్.రవిశంకర్ పత్నాయక్, అలై. జె.కృష్ణప్రసాద్, అలై. పాలురి సుబ్బారావు, అలై. మాలాది మనోహర వర్మ, కార్యదర్శి అలై. దులుపూడి రామకృష్ణ, అలై. మాలాది ఈశ్వరి, అలై. నిమ్మకాయల వెంకటేశ్వరరావు, అలై. కోల సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతిని పూజిద్దాం - పర్యావరణాన్ని పరిరక్షిద్దాం


**- ఒమ్మి రఘురామ్**

**- మట్టి ప్రతిమలు తయారుచేసి అలరించిన వివేకానంద విద్యార్థులు**



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అత్యంత పవిత్రమైన తొలి పండుగ వినాయక చవితిని భక్తి శ్రద్ధలతో మట్టి వినాయకున్ని పూజించి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని కాకినాడ జిల్లా, జగ్గంపేట, వివేకానంద విద్యా సంస్థల ప్రిన్సిపాల్ అండ్ కరెస్పాండెంట్ ఒమ్మి రఘురామ్ అన్నారు. వివేకానంద విద్యా సంస్థల్లో విద్యార్థులు మట్టితో సృజనాత్మకతతో వివిధ ఆకారాలలో వినాయక ప్రతిమలు తయారు చేశారు. తొలుత విద్యార్థులు వినాయకుని రూపంలో ఏర్పడి వినాయకుని పట్ల వారికున్న భక్తి శ్రద్ధలను తెలియజేసారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ మన ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలను కొనసాగించాలని,అదే సమయంలో ప్రకృతికి, పర్యావరణానికి హాని తలపెట్టకూడదని, హాని తలపెడితే ప్రకృతి కన్నెర్ర చేస్తే వినాశనం తప్పదని అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ బొమ్మలు, ఇతర రసాయనాలు ఉపయోగించి తయారు చేసిన వినాయక ప్రతిమలు పూజలో వినియోగించి నిమజ్జనం చేయరాదన్నారు. వినాయక మండపాల వద్ద జాగ్రత్తగా ఉండాలని ఎటువంటి ప్రమాదాలకు గురికావద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మట్టి వినాయక బొమ్మల తయారీలో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 30న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** ఈ నెల 30వ తేదిన ఉదయం 11 గంటలకు, మున్సిపల్ కౌన్సిల్ హాలు నందు కౌన్సిల్ సాధారణ సమావేశం మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు అధ్యక్షతన నిర్వహించబడునని, కమీషనర్ కె.శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ మెంబర్లు పాల్గొననున్నారని, కమీషనర్ తెలిపారు. కావున పురపాలక సంఘ వివిధ శాఖల విభాగాధిపతులు విధిగా హాజరు కావాలని, కమీషనర్ తెలిపారు.

# వైసీపీ వైఫల్యం వల్లే కూటమి అధికారంలోకి వచ్చింది



కూనవరం,మేజర్‌న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలం వైసిపి చేతగాని పాలన కారణంగానే కూటమి అధికారంలోకి వచ్చిందని టిడిపి సీనియర్ నాయకులు చలికాని ఉమామహేశ్వరరావు కూనవరం గ్రామ శాఖ అధ్యక్షులు హెచ్ రవి జనసేన నాయకులు వైస్ ఎంపీపీ బండారు సాంబశివరావు నాయకులు మాట్లాడుతూ రెండు రోజుల క్రితం వైసీపీ మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి ఈ ప్రాంతంలో పర్యటించి ఈ ప్రాంతంలో పర్యటించి ప్రభుత్వంపై కూటమి ప్రభుత్వంపై చేతకాని విమర్శలు చేశారని వారు విమర్శించారు. రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఏడాది పాలనలోనే అభివృద్ధిలో దూసుకుపోతూ ఉంటే ఇది మార్చలేని ధనలక్ష్మి అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో మండలాల ప్రజలకు ఇక్కడ సాధ్యం కానీ హామీలు ఇచ్చి హామీలు ఇచ్చారన్నారు సాక్షాత్తు ఆ పార్టీ నాయకుడు జగన్మోహన్ రెడ్డి వీఆర్ పురం మండలంలో పర్యటించి లక్ష 15000 తీసుకున్న ప్రతి ఎకరానికి మూడు లక్షల 85000 ఇస్తానని హామీ ఇచ్చారన్నారు. కానీ ఇవ్వలేక చేతులెత్తేసారు అన్నారు వైసిపి పాలనలో ముంపు మండలాల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. రంపచోడవరం నియోజకవర్గం లో మా గౌరవ ఎమ్మెల్యే తన సొంత డబ్బులతో కారుని అంబులెన్స్ గా మార్చిన ఘనత మా ఎమ్మెల్యేదే. ఈ 11 మండలాల్లోని అనారోగ్యం బాగోలేక చనిపోయిన మృతదేహాలను తన సొంత అంబులెన్స్ లోని ఇప్పటివరకు 144 మందిని తరలించటమే జరిగింది. గతంలో కూనవరం పంచాయతీ ఉదయ భాస్కర కాలనీలోని వారి ఇంటికి ఎటువంటి నష్టపరిహారం పోలవరం లిస్టులో కూడా లేకుండా వైసిపి గవర్నమెంట్ చేయడం జరిగింది కానీ మా కోటను ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎమ్మెల్యే శిరీష దేవి ఈ సమస్యను కలెక్టర్‌తో మాట్లాడి ఈరోజు ఉదయ భాస్కర కాలనీవాసులకి ఇంటి వాల్యూషన్ అమౌంట్‌తో పాటు వారికి సొంత ఇల్లు కూడా ఇవ్వడం జరుగుతుంది. ఇసుక దందా చేస్తున్నారు అన్నారు అసలు ఇసుక దందా అనేది గత పదిహేళ్లుగా మీరు స్టాక్ పెట్టుకొని ఉంచి ఇస్తానుసారంగా మీరు తొలగించడం జరిగింది కానీ మా కూటమిప్రభుత్వం అధికారంలోకి రాగానే చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు ఇసుక ర్యాంపుల్ దగ్గర తెలుగుదేశం పార్టీ నాయకులు జెండాలు కట్టి కొబ్బరికాయలు కొట్టి ఆ ఇసుకను ఫ్రీగా ట్రాక్టర్ ద్వారా ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది. ఇకనుంచైనా తప్పుడు ప్రచారాలు మానుకోండి ఖబర్దార్ మా ఎమ్మెల్యే సంక్షేమ అభివృద్ధి ఈ 11 మండలాలు అందరికీ తెలుసు. ఈ కార్యక్రమంలో భాగంగా కూటమి నాయకులు సీనియర్ నాయకులు ఎండి షరీఫ్ గుత్తుల బుజ్జిబాబు, మచ్చ శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నెన్నో శిఖరాలని అధిగమించాలని అభినందించిన ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి





రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ : 9వ అంతర్జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్–2025 నిర్వాహించిన నేతాజీ ఇండోర్ స్టేడియం కలకత్తాలో జరిగిన 9th ఇంటర్నేషనల్ కరాటే 2025.(ఇండియా ఛాలెంజర్స్ కప్) అండర్ 14,17,19 వివిధ కేటగిరీలో గోల్డ్ మరియు సిల్వర్ మెడల్స్ సాధించిన మా రాజమండ్రి మరియు ధవళేశ్వరం విద్యార్థి విద్యార్థులు పాలూ పాఠశాలలు నుంచి ప్రతిభను కనపరిచారు. గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులు అండర్ 14 విభాగంలో 40kgs T.గణేష్,35kgs N.నిఖిలేష్ అండర్ 17విభాగంలో 48kgs A.వెంకట కావ్యశ్రీ అండర్ 17 విభాగంలో 45 kgs P.పూజ అండర్ 19 విభాగంలో 55kgs k.లక్ష్మీ భవాని సిల్వర్ మరియు మెడల్ సాధించిన విద్యార్థులు అండర్ 14 విభాగంలో 32kgs కటాస్ విభాగంలో K.శ్రీలాస్య అండర్ 19 విభాగంలో ఎన్.శ్రీలక్ష్మీ లత 50 kgs అండర్ 14 విభాగాల 48kgs.అర్.సహస్ర రేఖ కాంస్య పతకం సాధించిన విద్యార్థులు అండర్ 14 విభాగాలు లో 35kgs A.G.వికాశ్ నారాయణ 37kgs N.శరత్ శ్రీ వంశీ అండర్ 19 విభాగంలో 68 kgs. వైష్ణవి వీళ్ళందరినీ ఎమ్మెల్యే శ్రీ బుచ్చయ్య చౌదరి గారు మరియు స్పోర్ట్స్ కరాటే డో జనరల్ సెక్రటరీ కె.కీర్తన్ గారు అభినందించి సత్కరించారు.అలాగే మాస్టర్ పిల్లి అరుణ్‌కుమార్ గారు మరియు కోచ్ సుధీర్ కుమార్ గారు మరియు నాగేశ్వరి పాల్గొన్నారు. ఎమ్మెల్యేగారు మాట్లాడుతూ ఇంకా ఎన్నెన్నో శిఖరాలని అధిగమించాలని అభినందించారు.

# రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలి

– వైస్ చైర్మన్ టి.విజయ్ కుమార్

అనపర్తి, మేజర్ న్యూస్ : నేటి పర్యావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని రైతులందరూ ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ టి విజయ్ కుమార్ అన్నారు. రైతులు రసాయనాలపై ఆధారపడకుండా, పర్యావరణానికి మేలు చేసే ప్రకృతి వ్యవసాయాన్ని ప్రాధాన్యంగా తీసుకోవాలని విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం అనపర్తి మండలం ఏ.సావరం గ్రామంలో వ్యవసాయ అధికారులతో కలిసి పర్యటించి, ప్రకృతి వ్యవసాయం చేపట్టిన రైతులను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రకృతి పద్ధతుల్లో సాగు చేస్తున్న పొలాలను పరిశీలించి, రైతులతో ముచ్చటించారు. జిల్లాలో ప్రకృతి వ్యవసాయం విస్తీర్ణం ఎంత ఉందో అధికారులను అడిగి తెలుసుకుని, రైతు సోదరులందరినీ ఈ పద్ధతికి ప్రోత్సహించాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం ప్రయోజనాలు వివరిస్తూ, రైతులతో కలిసి డ్రమ్ సీడర్ ద్వారా విత్తనాలు వేసిన ఆయన, ప్రకృతి వ్యవసాయం ద్వారా మట్టిలో సారాన్ని పెంపొందించుకోవచ్చుని, నీటి వినియోగం తగ్గుతుందని, రసాయన ఎరువులు మరియు పురుగుమందులు ఉపయోగించకుండా ఆరోగ్యకరమైన పంటలు పండుతాయని విజయ కుమార్ వివరించారు. ఈ విధానం రైతుల ఉత్పత్తి ఖర్చులను తగ్గించి ఆదాయాన్ని పెంచడమే కాకుండా,విని యోగదారులకు సురక్షితమైన ఆహారం అందిస్తుందని చెప్పారు. "ప్రకృతి వ్యవసాయం ద్వారా పర్యావరణానికి మేలు కలగడమే కాకుండా, రైతుల ఆరోగ్యం మరియు వినియోగదారుల ఆరోగ్యాన్ని కాపాడే దిశగా ఇది గొప్ప పరిష్కారం అని, అందువల్ల ప్రతి రైతు ఈ పద్ధతిని ఆచరణలో పెట్టాలని" అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు, ప్రాజెక్ట్ మేనేజర్ తాతారావు, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ కృష్ణ, డెల్టా జిల్లాల ప్రాజెక్టు మేనేజర్లు, మండల వ్యవసాయ అధికారులు, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఆదిత్య యూనివర్సిటీలో "ఏ.ఐ. సాధనాలు విద్య మరియు పరిశోధన " శిక్షణ కార్యక్రమం విజయవంతం



గండేపల్లి, మేజర్‌న్యూస్ : గండేపల్లి మండలం సూరం పాలెం ఆదిత్య యూనివర్సిటీలోని ఆదిత్య లెర్నింగ్ అకాడమీ మరియు ఏ.ఐ.ఎం.ఎల్. విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఏ.ఐ. సాధనాలు విద్య మరియు పరిశోధన పై శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ ఆన్‌లైన్ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థులు, పరిశ్రమ నిపుణులు ఏఐ సాధనాలు, కంప్యూటింగ్ రంగంలో ఫండమెంటల్స్ సిద్ధాంతాలు, డిప్సిట్, గ్రేడ్ స్కోప్, ఎడ్యుకేఫ్ ఏఐ,బ్రైస్క్ ఏఐ, ఖాన్మిగో, ఖాన్ అకాడమీ, నెప్కిన్.ఏఐ, టాక్టిక్, నోషన్ ఏఐ, ఎలిసిట్, రీసెర్చ్ రాబిట్, సిస్పేస్, క్విల్‌బోట్, వర్డ్‌ట్యూన్, పేపర్‌పాల్, ట్రింకా, టైపింగ్.కామ్, క్విజిజ్, రోడ్‌మ్యాప్, సునో ఏఐ , క్లాడ్, డీప్‌సీక్ ఏఐ, గామా ఏఐ, లియోనార్డో ఏఐ, డాల్-ఇ ల వంటి విషయాలను సూత్రంగా అర్థం చేసుకోవడంతోపాటు ప్రాక్టికల్ డెమోలకు ప్రత్యక్షంగా లబ్ధి పొందారు. డిప్యూటీ ప్రో వైస్ ఛాన్సలర్ డా.ఎం. శ్రీనివాసరెడ్డి ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం మీదఅవగాహన పెరిగిందని తెలిపారు.ముగింపు కార్యక్రమంలో డా.ఎం. శ్రీనివాసరెడ్డి, డా.ఎం. బి.శ్రీనివాస్, డా.ఎస్.రమాశ్రీ, డా.ఏ. రమేష్ డా.జి.సురేష్, డా.ఎం.వెంకటేష్, డా.ఏ. వానతి, డా.ఏ.లక్ష్మణరావు, డాక్టర్.శరవణన్, డాక్టర్ టి.సుమన్ కుమార్,డా.ఐ. వీరాంజనే యులు, డాక్టర్ ఎన్. రాజేష్ మరియు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే సహించేది లేదు

– రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచుకోవాలి
– పి ఓ కట్ట సింహాచలం



రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలని అధిక ధరలకు విక్రయిస్తే సహించేది లేదని రంపచోడవరం ఐ టి డి ఏ పి ఓ కట్ట సింహాచలం హెచ్చరించారు. మండలంలోని రాజవొమ్మంగిలో ఈ యేడాది నూతనంగా ఏర్పాటు చేసిన గ్రోమోర్ ఎరువుల షాపును పి ఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్‌ను, స్టాక్‌ను పరిశీలించారు. రైతులకు సరిపడ యూరియాను సిద్ధంగా ఉంచుకోవాలని వ్యవసాయేతర ఉపయోగాలకు ఎరువులను విక్రయించవద్దని అలానే ఎరువులు బ్లాక్ చేసి ఎరువులు కొరత చూపించి ఎక్కువ ధరలకు విక్రయించి నట్లయితే లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. తాసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో యాదగిరిశ్వరరావు, సిఐ గౌరీ శంకర్, వీఆర్వో సూర్యకాంతం ఉన్నారు.

## ఆదిత్య యూనివర్సిటీలో పర్యావరణహిత గణేశ విగ్రహాల పంపిణీ



గండేపల్లి, మేజర్‌న్యూస్ : ఆదిత్య యూనివర్సిటీ, జాతీయ సేవా పథకం మరియు రోట్రాక్ట్ క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణహిత గణేశ విగ్రహాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు స్వయంగా 250 గణేశ విగ్రహాలను తయారు చేసి పంపిణీ చేశారు. కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా డిప్యూటీ ప్రో చాన్సలర్, డా.ఎం. శ్రీనివాస రెడ్డి, వైస్ చాన్సలర్. ప్రొ ఫెసర్. ఎం.బి.శ్రీనివాస్, ప్రో వైస్ చాన్సలర్స్, డా.ఎస్. రామశ్రీ,డా. ఏ. రమేష్, రిజిస్ట్రార్. డా.జి. సురేష్, మరియు , డీన్ స్టూడెంట్ అఫైర్స్.డా. డి.కిషోర్ పాల్గొన్నారు. వక్తలు తమ సందేశంలో పండుగలను పర్యావరణహితంగా జరుపుకోవడం అవసరాన్ని నొక్కి చెప్పారు. చీరూ వాలంటీర్ల సృజనాత్మకతను అభినందిస్తూ, సమాజంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు మరియు స్థానిక ప్రజలకు విగ్రహాలను పంపిణీ చేసి, ప్రకృతి కాపాడే విధంగా గణేశ చతుర్థి వేడుకలను జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమల తయారీ, పంపిణీ కార్యక్రమం

**– మట్టి గణపతిని పూజిద్దాం.. జల కాలుష్యాన్ని నివారిద్దాం..**

**– అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మట్టితో చేసిన వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని కాపాడాలని అవగాహన మరియు వినాయక ప్రతిమల తయారీ, పంచిపెట్టే కార్యక్రమం రెండు రోజులపాటు నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు మాట్లాడుతూ మట్టి గణపతే మహాగణపతి అంటూ క్లేవినాయక జై వినాయక అని పిలుపునిచ్చారు. మహాగణపతి పూజలో మట్టితో చేసిన ప్రతిమకు పూజచేయడం మంచిదని, పర్యావరణానికి ఎటువంటి హాని కలుగకుండా నీటిలో సులభంగా కరిగిపోయి నీటి కాలుష్యం జరగకుండా ఉంటుందని అన్నారు. పర్యావరణ పరిరక్షణ దిశగా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ అధికారులు టీ తేజేశ్వరరావు, బి అశ్వినిలను మరియు ప్రతిమలను రూపొందించిన విద్యార్థులను అభినందించారు. ఆదిత్య డిగ్రీ కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం నిర్వహించ దలచిన వినాయక నవరాత్రి మహెూత్సవాలలో మట్టి గణపతిని పూజించి, పర్యావరణానికి మేలు జరిగేవిధంగా, విద్యార్థులకు స్ఫూర్తి దాయకంగా నిలవాలని పిలుపు నిచ్చారు. మట్టిగణపతిని పూజించడం వలన పొందే ఉపయోగాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం కళాశాల అధ్యాపకులలకు విద్యార్థులకు మట్టి వినాయక ప్రతిమలను అందించారు. తదుపరి ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులు కళాశాల పరిసర ప్రాంతాలలో వినయక ప్రతిమలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఈనాడు జర్నలిస్ట్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ సత్యనారా యణ, క్యాంపస్ ఇన్చార్జి మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు, డి అశ్విని మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటికి మంచి గుర్తింపు తీసుకురావాలి

**– ఎమ్మెల్యే రాజప్ప, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల బాబు**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం వ్యవసాయ మార్కెట్ కమిటిని అభివృద్ధిలో ముందంజలో ఉంచాలని, మంచి గుర్తింపు తీసుకురావాలని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు)లు అన్నారు. మంగళవారం పెద్దాపురం పట్టణంలోని భాస్కర కాలనీ పరిధిలో గల డి కన్వెన్షన్ హాలు నందు వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ నూనె మంగాలక్ష్మీ రామారావు అధ్యక్షతన అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజప్ప మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కమిటి ద్వారా చేయవలసిన పనులు సకాలంలో చేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్‌ఛైర్మన్ మాదిరెడ్డి చంద్రశేఖర్, సభ్యులు చాగంటి వరలక్ష్మీ, గోలి దేవి, గురజారపు దుర్గభవాని, గుత్తుల సూర్యావతి, జల్దాని సుబ్రహ్మణ్యం, రేలంగి వెంకట్రావు, కొమ్మిరెడ్డి వీరసత్యవేణి, సైనం సాల్మన్‌రాజు, తలాటం నాగబాబు, త్సలికి దుర్గ, అమలదాసు యేసుబాబు, గాధంశెట్టి శ్రీనివాస్, యాళ్ళ వీరబాబు, పెద్దాపురం మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, కూటమి నాయకులు, మట్టేశ్రీనివాసరావు, కొల్లూరి సూర్యప్రకాశరావు, పాలకుర్తి శ్రీనివాసాచార్యులు, జనసేన పట్టణాధ్యక్షులు పొలమరశెట్టి సత్తిబాబు, సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ డి.శ్రీనివాస్, సూపర్‌వైజర్ శ్రీదేవి, రైతుబజార్ ఎస్టేట్ ఆఫీసర్ తుమ్మల వెంకట్, యుడిసి కె.వి.సత్యనారాయణ, మార్కెట్ కమిటి సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాలో తహసీల్దార్లు క్షేత్రస్థాయి పర్యటనలు తప్పనిసరిగా చేయాలి

**– జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు**



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** జిల్లాలో మండల తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో పర్యటనలు తప్పనిసరిగా చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో ఆర్డీవోలు, మండల తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆదేశములను అనుసరించి , క్షేత్రస్థాయి రెవెన్యూ అధికారుల పనితీరుపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతోందని జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు తెలిపారు. రాష్ట్ర స్థాయి అధికారులు వీడియో కాన్ఫరెన్స్, టెలికాన్ఫరెన్స్‌ల ద్వారా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లపై బాధ్యతను స్పష్టం చేస్తున్నారని, క్షేత్రస్థాయి అధికారుల పనితీరు జిల్లా అభివృద్ధి ప్రగతిపై నేరుగా ప్రభావం చూపుతుందని ఆయన చెప్పారు. రెవెన్యూ అధికారులకు నిర్దేశించిన మండల పరిధిలోని లక్ష్యాలను పూర్తి చేయాలని చిన్న రాముడు ఆదేశించారు. ప్రభుత్వ పథకాల అమలు, ఫిర్యాదుల పరిష్కారం, రెవెన్యూ రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం ఉండకూడదని జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు స్పష్టం చేశారు. నీటి పన్ను వసూళ్లను పూర్తిచేయడం, పేదలకు కేటాయించిన ఇళ్ల స్థలాల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని, సదరు డేటా యాప్‌లో నమోదు చేయడం, క్షేత్ర స్థాయిలో పర్యటన నేపథ్యంలో రేషన్ షాపుల తనిఖీ తప్పనిసరి అని ఆయన గుర్తు చేశారు.జిల్లాలో రీ సర్వే పురోగతిని జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో 19 మండలాల్లో 272 రెవెన్యూ గ్రామాలకు సంబంధించి 6,05,331.86 ఎకరాల విస్తీర్ణంలో రీసర్వే ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు మూడు దశల్లో 190 గ్రామాల్లో పునఃసర్వే పూర్తయిందన్నారు. మొదటి దశలో 45 గ్రామాలు (83,903.353 ఎకరాలు) రెండవ దశలో 54 గ్రామాలు (1,83,296.396 ఎకరాలు), మూడోవ దశలో 91 గ్రామాలు (3,31,635.907 ఎకరాలు) రీ సర్వే చేపట్టినట్లు తెలిపారు. రీ సర్వే ప్రస్తుతం పైలట్ ప్రాజెక్ట్‌లో 16 గ్రామాల్లో 35,026.40 ఎకరాలు, రెండవ దశలో 48 గ్రామాల్లో 1,87,771.68 ఎకరాలు పూర్తయ్యాయన్నారు. మిగిలిన 79 గ్రామాల్లో 3,67,903.15 ఎకరాల విస్తీర్ణంలో పునఃసర్వే చేయాల్సి ఉంది. రీ ఫోటోలు సరిగా అప్లోడ్ కాని గ్రామాలను గుర్తించి సదరు వివరాలు సరి చేయాలన్నారు. పాస్‌బుక్ ప్రింటింగ్ వేగవంతం అవుతుందని సూచించారు. తదుపరి దశలో కొవ్వూరు, నిడదవోలు మునిసిపాలిటీలు, రాజమహేంద్రవరం అర్బన్ ప్రాంతాల్లోని 14,630.623 ఎకరాలు రీసర్వేకు ప్రాధాన్యమివ్వాలని జేసీ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి టి.సీతారామ మూర్తి, ఏ.డి. సర్వే అధికారి బి. లక్ష్మి నారాయణ, ఆర్డీవోలు, తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, కలెక్టరేట్ అధికారులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మదర్ తెరిసా జన్మదిన వేడుకలు



**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి మండలం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆగస్టు 26వ తేదీ మంగళవారం మదర్ తెరిసా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మదర్ తెరిసా జయంతి సందర్భంగా పెరవలి మండలం లైన్స్ క్లబ్ అధ్యక్షులు దేవరపు వెంకట్రాయుడు ఆధ్వర్యంలో తణుకు గవర్నమెంట్ హాస్పిటల్‌లో లెప్రసీ ట్రీట్మెంట్ తీసుకుంటున్న రోగులకు బ్రెడ్, ఫ్రూట్స్, బిస్కెట్స్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జోన్ చైర్ పర్సన్ మాదిరెడ్డి కృష్ణకు మారి, లైన్స్ క్లబ్ సెక్రటరీ సలాది ఉదయ భాస్కరరావు, డైరెక్టర్లు ఏడిద వీర వెంకట సత్యనారాయణ మూర్తి, పొప్పుప్పు హారే రామప్రసాద్, సభ్యులు యాతం రామకృష్ణ, ఇప్పుడు ఉజ్వల లైన్స్ క్లబ్ సభ్యులు మారేడు మారేడీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఆర్ ఎస్ఐ ఎన్.పాపారావుకు మదర్ థెరిస్సా సేవా అవార్డు



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ఏపీఎస్పీ (థర్డ్ బెటాలియన్) ఏ ఆర్ ఎస్ఐ ఎన్. పాపారావుకు మథర్ తెరిస్సా సేవా పురస్కారం లభించింది. అవార్డు అందుకున్న అనంతరం పిఠాపురం విచ్చేసిన ఆయన మీడియాతో మాట్లాడుతూ భారతరత్న విశ్వశాంతి దూత సేంట్ మదర్ థెరిస్సా జయంతి వేడుకలలో భాగంగా అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంలో మదర్ థెరీసా ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆహ్వాన కమిటీ సభ్యులు నల్లమిల్లి వీర రాఘవరెడ్డి, సుబ్బరాజు వర్మ, సంస్థ ఫౌండర్ దిట్ల కిషోర్ మరియు ప్రముఖుల చేతుల మీదుగా మదర్ తెరిస్సా సేవా అవార్డును అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో బెటాలియన్ పరిధిలో ఉన్న సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులకు, వృద్ధులకు, చిన్న పిల్లలపై జాగ్రత్తలు తీసుకుంటూ దశలవారీగా సహాయ సహకారాలు అందించుట వ్యాక్సిన్ వేయించుట వంటి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను అవార్డు లభించింది అన్నారు. అవార్డులు సంఘం మరియు సమాజం పట్ల సేవా భావం పట్ల మరింత బాధ్యతను పెంచుతాయని అన్నారు. చేసిన సేవ ప్రతిభను గుర్తించి అవార్డు అందజేసిన ట్రస్ట్ వారికి అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. సేవా కార్యక్రమాలు చేయుటకు గాను తనకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించి ప్రోత్సహించిన పోలీసు ఉన్నదా అధికారులకు తోటి ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు.

## చిరువ్యాపారులకు ఉచిత ఉద్యమ ఆధార సర్టిఫికెట్



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గండేపల్లిలో ఈనెల 28వ తేదీ గురువారం చిరు వ్యాపారులకు ఉచితంగా ఉద్యమ ఆధార్ సర్టిఫికెట్‌లు చేస్తారని ఈ అవకాశాన్ని అర్హులైన చిరు వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని వెలుగు ఏపిఎం సన్యాసిరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సన్మోహన్ ఆదేశాల మేరకు జిల్లాగ్రామిణాభివృద్ధి సంస్త ద్వారా గండేపల్లి మండల మహిళా సమాఖ్య నందు ఉదయం 10 గంటలనుండి మండలంలో ఉన్న చిరు వ్యాపరస్తులందరికి ఉద్యమ అదార్ సర్టిఫికెట్‌ను ఉచితంగా జిల్లా నుండి టీం వచ్చి సర్టిఫికెట్లను చేయనున్నారు. కనుక ఈ అవకాశాన్ని సద్వినియొగం తీసుకోవాలని కోరారు.

# బ్రాహ్మణ సమాజానికి బహిరంగ క్షమాపణలు

**- మహాసేన రాజేష్**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** బ్రాహ్మణ సమాజానికి బహిరంగ క్షమాపణలు చెబుతున్నానని మహాజన రాజేష్ అన్నారు. పిఠాపురంలో గత 2020 సంవత్సరంలో... జరిగిన విగ్రహాల ధ్వంసం ఘటనలపై కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో తాను చేసిన వ్యాఖ్యలు బ్రాహ్మణ సమాజాన్ని ఆవేదన గురిచేసిన కారణంగా... యావత్ బ్రాహ్మణ సమాజానికి, బ్రాహ్మణ సంఘాలకు బహిరంగ క్షమాపణలు చెబుతున్నానన్నారు. మంగళవారం స్థానిక పాదగయ క్షేత్రం వద్ద బ్రాహ్మణ సంఘాలను, హైందవ సోదరులను మర్యాదపూర్వకంగా కలిసి క్షమాపణలు కోరారు. ఈ సందర్భంగా మహాసేన రాజేష్ మీడియాతో మాట్లాడుతూ... 2020 సంవత్సరంలో పిఠాపురంలో విగ్రహాలను ధ్వంసం చేసిన ఘటనపై సోషల్ మీడియా వేదికగా తాను కొన్ని వ్యాఖ్యలు చేయడం జరిగిందని, ఆ వ్యాఖ్యలు బ్రాహ్మణ సమాజాన్ని హైందవ సోదరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయంటూ వారు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఇటువంటి ఘటనలను తాను ఎప్పుడూ ప్రోత్సహించలేదని, జరిగిన ఘటనపై పోలీసులు ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకోవడంతో తాను కూడా హర్షించానని, కొంతమంది వ్యక్తులు ఉద్దేశించి అన్నాను తప్ప ఆరోజు తనకు అందిన సమాచారం మేరకు కొంతమంది వ్యక్తులను ఉద్దేశించి అన్నానే తప్ప బ్రాహ్మణ సమాజాన్ని హైందవ సోదరులను కించపరచాలనే ఉద్దేశం తనకు ఎన్నడూ లేదన్నారు. పెట్టిన కేసును వారే ఉపసంహరించుకోవడంతో... మర్యాదపూర్వకంగా కలిసి బహిరంగ క్షమాపణ కోరుతున్నానన్నారు. బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ... గతంలో మహాసేన రాజేష్ చేసిన వ్యాఖ్యలు బ్రాహ్మణ సమాజాన్ని హైందవ సోదరులను కించపరిచే విధంగా ఉండడంతో చట్ట ప్రకారం చర్యలకు పూనుకున్నామని,మహాసేన రాజేష్ బహిరంగ క్షమాపణ స్వాగతిస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఇటువంటి వివాదాలకు తావు లేకుండా కలిసి మెలిసి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు పొక్కులూరి రాజా, సురేష్, న్యాయవాది ముమ్మిడి శ్రీను, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు డి. వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# రెడ్ క్రాస్ క్యాన్సర్ బ్లాకు నిర్మాణం త్వరలో ప్రారంభం

**- కలెక్టర్ షన్మోహన్ - చైర్మన్‌గా వై.డి.రామారావు**

**కాకినాడ, మేజర్‌న్యూస్ :** అత్యాధునిక క్యాన్సర్ వైద్యాన్ని అందించుటకు కాకినాడలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో త్వరలో క్యాన్సర్ బ్లాకు నిర్మాణం ప్రారంభమవుతుందని, శతవార్షికోత్సవాలకు సిద్ధమవుతున్న కాకినాడ రెడ్ క్రాస్ సమాజానికి అందించే సేవలకు ఇది తలమానికమవుతుందని కలెక్టర్ మరియు జిల్లా రెడ్ క్రాస్ సంస్థ అధ్యక్షులు షన్మోహన్ సగిలి తెలియజేశారు. మంగళవారం కలెక్టరేట్‌లో జరిగిన రెడ్ క్రాస్ జిల్లా శాఖ సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహిస్తూ కాకినాడ రెడ్ క్రాస్ సేవలలోను, నిర్వహణలోనూ రాష్ట్రంలో అగ్రగామిగా నిలిచిందని, సంస్థ చైర్మన్ వై.డి.రామారావు నాయకత్వంలో రాష్ట్రశాఖ కూడా దేశంలో అగ్రగామి కాగలదని ఆకాంక్షించారు. 2025-28 సం.కుగాను వై.డి.రామారావు చైర్మన్‌గా, ఎన్.సుగుణ వైస్ చైర్మన్‌గా, ఎన్.వి.వి. ఆర్.కె.ప్రసాద్ బాబు కోశాధికారిగా, కార్యవర్గ సభ్యులుగా జి.శివరామ కృష్ణ, బాదం బాలకృష్ణ, ఎస్.వి.ఎం.చంద్రశేఖర్, పైడా భావన ప్రసాద్, ఆకెళ్ళ శాస్త్రి, ఎన్.భానుమతి, ముంజులూరు విశ్వేశ్వరరావు, సిహెచ్.విజయ ప్రకాష్ లు ఎన్నికయ్యారు. అనంతరం కలెక్టర్ వారితో ప్రతిజ్ఞ చేయించారు. రాష్ట్ర శాఖ పరిశీలకులుగా విచ్చేసిన రాష్ట్ర కోశాధికారి పి.రామచంద్ర రాజు రాష్ట్రంలోనే కాకినాడ జిల్లా శాఖను, చైర్మన్ వై.డి.రామారావును రాష్ట్రంలో ఉన్న రెడ్ క్రాస్ శాఖలన్నింటికీ ఆదర్శంగా భావిస్తామని, ఈ సమావేశంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ వై.డి.రామారావు ప్రవేశపెట్టిన సాలుసరి నివేదిక, ఆడిట్ నివేదిక, ఇతర అంశాలను సభ



ఏకగ్రీవంగా ఆమోదించింది. రామారావు మాట్లాడుతూ సంస్థ శతవార్షికోత్సవాలు. క్యాన్సర్ బ్లాక్ నిర్మాణాలను విజయవంతంగా పూర్తి చేయగలమని ధీమా వ్యక్తం చేశారు. రెడ్ క్రాస్ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు, సభ్యులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భముగా రెడ్ క్రాస్ సంస్థకు సేవలందించిన, విరాళాలు అందించి సహకరించిన దాతలకు, అధికారులకు బంగారు పతకాలను కలెక్టర్ ప్రధానం చేసారు. డిఆర్‌వో జె.వెంకట్రావు, జెడ్పీ సీఈవో వి.లక్ష్మణరావు, సిపివో పి.త్రినాథ, డ్వామా పిడి ఎ.వెంకట లక్ష్మి తదితరులు బంగారు పతకాలను అందుకున్నారు. రక్త దాన కార్యక్రమాలలో అత్యధిక రక్తదానం చేసిన ప్రభుత్వ శాఖల్లో వ్యవసాయ శాఖ జెడీ విజయ కుమార్, పిఠాపురం ఎంపిడివో, ప్రత్తిపాడు ఎమ్మార్వో తదితరులకు జ్ఞాపికలు అందచేశారు. సంస్థ కార్యదర్శి కె.శివ కుమార్ వందన సమర్పణ గావించారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు విశేషంగా పాల్గొన్నారు.

# బ్రాహ్మణ సంఘంచే వినాయక ప్రతిమలు పంపిణీ

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** శ్రీ బ్రాహ్మణ అభివృద్ధి సమాఖ్య సేవా సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా భరద్వాజ సేవా సంఘం అందజేసిన పర్యావరణహిత వినాయక ప్రతిమలు మరియు వ్రతాచారణ పుస్తకాలు అందరికీ పంపిణీ చేయడం జరిగిందని వ్యవస్థాపక అధ్యక్షులు పసుమర్తి సత్యనారాయణమూర్తి తెలిపారు. రెండవ సంవత్సరం కూడా దిగ్విజయంగా వినాయకుడి మట్టి ప్రతిమలు మరియు వ్రతకల్ప పుస్తకాలు ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు. స్థానిక కరణం గారి జంక్షన్ వీరభద్ర రెస్టారెంట్ దగ్గర ఈ పంపిణీ కార్యక్రమాలను సంఘ సభ్యులతో కలిసి విజయవంతంగా నిర్వహించామని సత్యనారాయణమూర్తి తెలిపారు. భరద్వాజ సేవా సంఘం అధ్యక్షులు డాక్టర్ ఐ.వి.రావు, ముంజులూరి విశ్వేశ్వరరావులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ నిత్యము పౌరోహిత్య రంగంలోను మరియు అర్చక వృత్తిలోనూ ఉంటూ సమాజ హితాన్ని కోరుకునేవారే ఈ సేవా కార్యక్రమాన్ని ఉచితంగా నిర్వహించడం జరుగుతోందని చెప్పారు. వ్రతాలలో ప్రథమ పూజగా వినాయక వ్రతాన్ని నిర్వహించడం మనందరి ఆచారమని అంతేకాకుండా నిత్యము దైవారాధనలో పాల్గొనే తామంతా సేవా సంఘాన్ని స్థాపించి తమకు తోచిన విధంగా ప్రముఖుల సహకారంతో సంవత్సర కాలంగా అనేకకార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించామని సత్యనారాయణమూర్తి చెప్పారు. త్వరలో సభ్యులతోపాటు



రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బ్రాహ్మణులందరికీ ప్రత్యేక జీవిత భద్రత కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు త్వరలో ఆవివరాలను ప్రకటిస్తామని సత్యనారాయణమూర్తి తెలిపారు. ఈకార్యక్రమానికి సహాయ సహకారాలను సంఘ ముఖ్య సలహాదారులు నాగ మహాశయ, కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ పరుశురామ్, గౌరవ అధ్యక్షులు కందాల రవీంద్రనాథ్ (రవి), మండలీక శాస్త్రి, ఇంద్రగంటి శ్రీనివాస్, అగ్ని మావయ్య (పిఠాపురం) అందించారు. కార్యక్రమంలోసంఘం ఉపాధ్యక్షులుకడియాల సత్య నారాయణ మూర్తి, కోశాధికారి కప్పగంతుల సాయిరాం శర్మ, కార్యవర్గ సభ్యులు పసుమర్తి రామకృష్ణ, కొంపెల్ల వెంకట సుబ్బారావు, వడిపతి రాజేశ్వరరావు, వోలేటి ఆంజనేయులు, చలపతి, ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్య సూత్రాలు పాటించాలి

- పిఓ కట్ట సింహాచలం



**రాజవొమ్మంగి, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్య సూత్రాలు పాటించాలని రంపచోడవరం పి ఓ కట్టా సింహాచలం అన్నారు. మంగళవారం రాజవొమ్మంగి ఏపీ గురుకుల బాలికల పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి ఎలా చదువుతున్నది, మెనూ సక్రమంగా అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. విద్య తోనే సమాజం అభివృద్ధి చెందుతుందని ప్రతి ఒక్కరు చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి అన్నారు. అలానే వర్షాకాలంలో విద్యార్థులకువేడి నీళ్లు అందుబాటులో ఉంచాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఎక్కడికక్కడ పారిశుద్య పనులు చేపట్టాలన్నారు. ప్రతి నెల సరఫరా చేసే గుడ్లు మాంసం, కూరగాయలు సప్లై ఎలా జరుగుతున్నది ప్రిన్సిపాల్‌ని అడిగి తెలుసుకున్నారు. తాసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో యాదగిరి శ్వరరావు, సిఐ గౌరీ శంకర్, ప్రిన్సిపాల్ సత్యవేణి తదితరులు ఉన్నారు.

## వాడపల్లి వెంకన్న భక్తులకు మెరుగైన సౌకర్యాలు


**- డిప్యూటీ కమిషనర్ చక్రధరరావు**



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు తెలిపారు. మంగళవారం కూటమి నాయకులు కాబోయే చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిఈ ఉదయ్ కుమార్‌తో కలిసి ఆలయంలో ఉత్తర, దక్షిణ ద్వారాల వెడల్పు పనులతోపాటు, క్యూ లైన్ల ఏర్పాటు, వకుళమాత అన్నదాన భవనం నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్వారాల వెడల్పు తర్వాత భక్తులకు త్వరితగతిన దర్శనం లభిస్తుందని తెలిపారు. అనంతరం అధికారులతో వకుళమాత అన్నదాన భవనంలో బాయిలర్లు ఏర్పాటు తదితర పనులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకుడు ముదునూరి రాంబద్ర రాజు తదితరులు ఉన్నారు.

## ఎకో ఫ్రెండ్లీ క్లె ఐడీల్ వినాయక విగ్రహాలు పంపిణి చేసిన స్కూల్ విద్యార్థులు





**రావులపాలెం, మేజర్ న్యూస్ :** పర్యావరణ హిత మట్టి వినాయక ప్రతిమలు ఉపయోగించాలని సందేశాన్ని ఇచ్చారు రావులపాడు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు. రంగులు, ప్లాస్టిక్, రసాయనంతో కూడిన వినాయక ప్రతిమలు వాడడం వల్ల నీరు, వాతావరణం కలుషితమవుతున్నాయని అందువల్ల పర్యావరణ హిత పదార్థాలు తో మట్టి, పసుపు, బియ్యం పిండితో చేసిన ప్రతిమలు ఉపయోగించి వినాయక చవితి పండుగ చేసుకోవాలని రావులపాడు జడ్పీ హైస్కూల్ విద్యార్థులు తమ చిట్టి చేతులతో స్వయంగా మట్టితో వినాయక ప్రతిమలు చేసి గ్రామంలో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. తరువాత తమ చేసిన ప్రతిమలు గ్రామస్తులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆర్.మధుసూదనరావు, ఉపాధ్యాయులు కె.వి.శేఖర్, పీ.వీ.గిరి, సునీత, జ్యోతి బసు, సత్యవతి, శ్యామల, వీరవేణి, మేరీ జోన్స్, ఆంజనేయులు, సుజాత, వెంకటలక్ష్మి, గోపాలకృష్ణ, పద్మజ, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖలో ఉద్యోగాలు పొందిన విద్యార్థులకు ఘనసత్కారం



కాకినాడ,మేజర్‌న్యూస్ : జిల్లా కేంద్ర గ్రంథాలయం కాకినాడలో పోటీ పరీక్షలకు చదువుచున్నటువంటి విద్యార్థులలో 10మందికి ఆంధ్రప్రదేశ్ పోలీస్‌శాఖలో ఉద్యోగములు పొందిన సందర్భంగాఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆర్.సిహెచ్.వెంకట రావు విద్యార్థులను ఘనంగా సత్కరించడం జరిగినది.ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు అందరూ ప్రతిరోజు గ్రంథాలయమునకు వచ్చి ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఎంతో కష్టపడి పోటీ పరీక్షలకు చదువుతున్నారని, సుదూర ప్రాంతంలో నుండి వచ్చి గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని అలాగే మీ కష్టానికి తగిన ఫలితం లభిస్తుందని, అందుకు ప్రత్యేక నిదర్శనం ఈరోజు మీ ముందున్న ఈ 10 పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగములు పొందిన విద్యార్థులే ఉదాహరణని తెలియజేశారు. అలాగే మీ అందరూ కూడా కష్టపడి ఉన్నత శిఖరాలకు వెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. ఈ సందర్భంగా మన జిల్లా కేంద్ర గ్రంథాలయంలో చదువుకుని పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగములు సాధించినటువంటి విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగములు సాధించినటువంటి విద్యార్థులు ఒక్కొక్కరు మాట్లాడుతూ ఇక్కడ గ్రంథాలయం మాకు ఎంతగానో ఉపయోగపడిందని ఉదయం 8 గంటలకు వచ్చి రాత్రి 8 గంటల వరకు చదువుకోవడానికి మాకు ఎంతో ఉపయోగపడిందని తద్వారా మేము ఈరోజు ఈ ఉద్యోగాలు సాధించామని, ఇక్కడ సిబ్బంది సహకారం కూడా మాకు ఎంతో నచ్చిందని, మా కష్టానికి, కృషికి తగిన ఫలితం లభించిందని, అలాగే మిగిలిన విద్యార్థులు కూడా నిరాశ చెందకుండా కష్టపడి చదవటం ద్వారా మంచి ఫలితం వస్తుందని తెలియజేశారు. తదుపరి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వెంకటరావు పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగములు సాధించిన విద్యార్థులను సత్కరించి జ్ఞాపికలు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయ ఉప గ్రంథాలయ అధికారి కె.కిషోర్ మరియు గ్రంథాలయ సిబ్బంది ఎన్.వి.ఎస్.ఫణీంద్ర కుమార్, ఎ.వి.ఎస్.నాగేంద్ర కుమార్, జి.దుర్గా ప్రసాద్, వి.అరుణ మరియు కార్యాలయ సిబ్బంది ఎం.శ్రావ్య, ఎస్.రాజు, టి.సాయి వెంకట్రావు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

# వ్యాపారస్తులు కుదేలు

– వ్యాపారస్తుల ముఖాల్లో కనిపించని వినాయక చవితి



జగ్గంపేట, మేజర్ న్యూస్ : బుధవారం వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. దీంతో మార్కెట్లోకి వినాయకుడి విగ్రహాలు తోపాటు వాహనాలకు అనేక రకములు అయినటువంటి వివిధ రంగులతో కూడిన పేపర్ దండలు అనేక పండ్లు వస్తువులు అన్ని రకాల చెట్లు ఆకులను సేకరించి వాటిని పత్రిగా కట్టలు కట్టి అమ్మడం వాటిని స్వామివారికి సమర్పించడం పరిపాటిగా వస్తుంది . వీటిని మార్కెట్లో అమ్మడానికి జగ్గంపేటలో పెద్ద ఎత్తున మంగళవారం తీసుకొచ్చినప్పటికీ ఉదయం నుంచి వర్షం కారణమో లేక మంగళవారం సెంటిమెంట్ గానో తెలియదు కానీ మార్కెట్లో పెద్దగా కొనుగోలు సందడి కనబడలేదు. దీంతోపాటు సంవత్సరం అంతా కష్టపడి ఈ యొక్క బొమ్మలు తయారు చేసే కళాకారులు అమ్మకాలు లేక మంగళవారం కొంచెం దిగాలుగా ఉన్నారు. అయితే మంగళవారం సెంటిమెంట్ తో కొంతమంది మంగళవారం పొద్దు పోయిన తర్వాత రాత్రి కొనుగోలు చేస్తారో లేకపోతే బుధవారం ఉదయం కొనుగోలు చేస్తారా అన్న ఆశతో ఎదురుచూస్తున్న బొమ్మల తయారీదారులు చిరు వ్యాపారస్తులు పత్రి వ్యాపారస్తులు ఎదురుచూస్తున్నారు అయితే చాలావరకు పల్లె గ్రామాల అయితే పట్టణ గ్రామాలు అయితే బయటకు వచ్చి మట్టి విగ్రహాలతో పాటు పత్రులు వినాయక చవితి కావాల్సిన సామాన్లు ముందు రోజు కొనుగోలు చేయడం ఆనవాయితీగా వస్తుంది. అయితే తుఫాన్ కారణంగా వీరు బయటికి రాకపోవడంతో వ్యాపార దారులు ఇబ్బంది ఎదుర్కొంటున్నారు.

# పెరవలి మండలం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ

– ముఖ్య అతిథులు డిప్యూటీ తాసిల్దార్ సన్నీ బాబు, ఎస్ఐ ఎం ఎంకటేశ్వరావు చేతుల మీదుగా పంపిణీ



పెరవలి, మేజర్ న్యూస్ : పర్యావరణ పరిరక్షణలో భాగంగా వినాయక చవితి పండుగ జరుపుకునే ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలు ఉపయోగించాలని ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయనాల, ఆయిల్ పెయింట్లు తో తయారుచేసిన విగ్రహాలు ఉపయోగించడం వల్ల ప్రకృతి వినాశనం, జల వనరులు కలుషితం అవుతాయని పెరవలి ఎస్సై ఎం వెంకటేశ్వరావు అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం పెరవలి అభయాంజనేయ స్వామి సెంటర్లో ఆగస్టు 26వ తేదీ మంగళవారం పెరవలి మండలం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీల కార్యక్రమానికి పెరవలి ఎస్సై ఎం వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో మరొక ముఖ్యఅతిథిగా పాల్గొన్న పెరవలి మండల డిప్యూటీ తహసీల్దార్ సన్నిబాబు మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు చక్కటి నీరు, గాలి, ప్రకృతి సమతుల్యత అందించాలంటే ఇప్పటినుండి పర్యావరణహితంగా ప్రజలు జీవించాలని రసాయనాలు, ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను, ఉపయోగించవద్దని కోరారు. పెరవలి మండలం లైన్స్ క్లబ్ గత 16 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తుందని భవిష్యత్తులో లైన్స్ క్లబ్ ద్వారా మరిన్ని సేవలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ పులిదిండి పావని, పెరవలి మండలం లైన్స్ క్లబ్ సెక్రటరీ సలాది ఉదయభాస్కరరావు, డైరెక్టర్ ఏడిద వీర వెంకట సత్యనారాయణ మూర్తి, పొప్పుప్పు హరే రాంప్రసాద్, సభ్యులు యాతం రామకృష్ణ, అంగన్వాడి కార్యకర్త రాణి, గటికొప్పు నాగేశ్వరరావు, వీటి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన తప్పనిసరి



పిఠాపురం, మేజర్ న్యూస్ : పట్టణంలోని స్థానిక మంగయ్యమ్మరావు పేటలోని యూపీహెచ్ సిలో ఇంటెన్సిఫైడ్ ఐఈసీ అవేర్‌నెస్ క్యాంపెయిన్ 2025లో భాగంగా కాకినాడ చేంజెస్ సంస్థ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ పుష్ప కుమారి ఆదేశాలు మేరకు హెచ్ఐవి ఎయిడ్స్ లైంగిక వ్యాధులపై అవగాహన కార్యక్రమమును ఏర్పాటు చేశారు. తొలుత వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికి అవగాహన కల్పించి పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఎకెపిఎం ఉన్నత పాఠశాలలోని అవగాహన కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ దుర్గ భవాని మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ యూనిట్ పర్యవేక్షణలో లైంగిక ఆరోగ్యం పట్ల అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరి పాత్ర ఎంతైనా ఉందన్నారు. హెచ్ఐవి ఎయిడ్స్ ఏ విధంగా వ్యాప్తి చెందుతుంది, నివారణ మార్గాలు, అపోహలు, చికిత్స విధానాలు వివరించారు. విద్యార్థి దశనుండే ఇటువంటి వాటిపై అవగాహన కలిగి ఉండి ప్రలోభాలకు లొంగకుండా, ఉద్రేకానికి లోనుకాకుండా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వి రాజు, పి హెచ్ సి వైద్యులు వై. వినయ్ కుమార్, హెచ్ ఓ రమేష్, హెల్త్ అసిస్టెంట్ త్రిమూర్తులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశా వర్కర్స్, చేంజెస్ సంస్థ సభ్యులు సుశీత, నాగదుర్గ, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

# టాటా మ్యాజిక్ డ్రైవర్స్‌ను ఆదుకోండి

– సిఐటియు ఆధ్వర్యంలో అర్బన్ తహశీల్దార్‌కి వినతి పత్రం సమర్పించిన డ్రైవర్స్



కాకినాడ, మేజర్ న్యూస్ : టాటా మ్యాజిక్ వాహనాలకు డీజిల్ వేయించి రోజుకి రూ.1250 చెల్లించి మహిళల ఉచిత ప్రయాణంలో భాగస్వాములు చేయాలని కోరుతూ మంగళవారం మధ్యాహ్నం సిఐటియు ఆధ్వర్యంలో టాటా మ్యాజిక్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్స్ నాయకులు వినతి పత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా సిఐటియు నగర కో కన్వీనర్ పలివెల వీరబాబు, యూనియన్ కాకినాడ అధ్యక్షుడు వాలిశెట్టి శ్రీను లు మాట్లాడుతూ టాటా మ్యాజిక్ వాహనాలకు మహిళా ప్రయాణీకులే ఆధారమన్నారు. వాహనం తిరిగినా, తిరగకపోయినా 7గురు ప్యాసింజర్లు గల వాహనానికి క్వార్టర్లీ రూ.5500, 9 మంది ప్యాసింజర్లు ప్రయాణించే వాహనానికి క్వార్టర్లీ రూ.7200 ట్యాక్స్ చెల్లిస్తున్నామన్నారు. ఇవి కాకుండా ఇన్సూరెన్స్, టోల్ ట్యాక్స్ తప్పదన్నారు. మరొక ప్రక్క వాహనం రిపేరు, ఫైనాన్స్ చెల్లింపులు ఉంటాయన్నారు. ప్రస్తుతం టాటా మ్యాజిక్ డ్రైవర్స్ పూర్తిగా రోడ్డున పడ్డామని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నామన్నారు.

ఒరిస్సా రాష్ట్రంలో వలే టాటా మ్యాజిక్ వాహనాలకు లైఫ్ ట్యాక్స్ ఉండాలన్నారు. టాటా మ్యాజిక్ లతో పాటు ఇతర ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్స్ అందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, కాకినాడ ఓ ప్రైవేట్ ఫిట్‌నెస్ సెంటర్ రద్దు చేసి ప్రభుత్వమే నిర్వహించాలని, పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని తదితర డిమాండ్స్ వినతి పత్రంలో పేర్కొన్నారు. దీనిపై తహశీల్దార్ జితేంద్ర స్పందిస్తూ టాటా మ్యాజిక్ డ్రైవర్స్ విన్నపాన్ని జిల్లా కలెక్టర్ వారికి తెలియచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తుని యూనియన్ నాయకులు రెడ్డి వీరబాబు, పి. సూర్యచక్రం, చిన్న, రామకృష్ణ, కత్తిపూడి యూనియన్ నాయకులు జ. రాజేష్, ఎం. కృష్ణ, నాగదుర్గ, పిఠాపురం యూనియన్ నాయకులు వాసంశెట్టి శ్రీనివాస్, పి.మణి, ఎ.సతీష్, కాకినాడ యూనియన్ నాయకులు బి.సత్యనారాయణ మూర్తి, వి.హేమ కుమార్, కె.బాబూరావు, బద్రి, వీరు, శామ్యూల్, బాలాజీ, అర్జున్, సాయి లతో పాటు సిఐటియు నగర కన్వీనర్ మలక వెంకటరమణ, జిల్లా కమిటీ సభ్యుడు మేడిశెట్టి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# భర్తపై పెట్రోలు పోసి అంటించిన భార్య

రావులపాలెం, మేజర్ న్యూస్ : భర్త తాగొచ్చి ప్రతిరోజు గొడవ చేస్తుండడంతో విసుగు చెందిన భార్య పెట్రోల్ పోసి తగలబెట్టిన ఘటన మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం రావులపాలెం మండలం గోపాలపురం గ్రామానికి చెందిన మట్ట ఏంజలీనా జెస్సీఫర్ థామస్ తన భర్త మట్టా శ్రీనివాస్ ప్రతిరోజు తాగి వచ్చి వేధించడంతో వేధింపులు తాళలేక 25వ తేదీ రాత్రి సుమారు మూడు గంటల సమయంలో నిద్ర పోవుచున్న శ్రీనివాస్‌పై అప్పటికే తన వెంట తెచ్చుకున్న పెట్రోల్‌ను పోసి నిప్పు పెట్టగా భర్త మట్టా శ్రీనుకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. ఈ విషయమై రావులపాలెం పోలీస్ ఎస్సై కె.వి.రమణ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయుచున్నట్లు తెలియపరిచారు.